

# మానవుడు..!

మరాఠీ మూలం: మిరాస్‌దార్

తెనుగు : 'సుగమ్‌బాబు.'

ఊరవతలి గుళ్లోని ఆంజనేయస్వామి విగ్రహానికి చెమట పోస్తోందన్న వార్త అప్పటికప్పుడే మహామ్మారిలా ఊరంతా ప్రాకిపోయింది! మొట్టమొదట అందరికంటే ముందుగా ఈ విషయం నాగరాజుకు తెలిసింది. ఇంకేముంది, నువ్వుగింజైనా నానని ఆ నోరు ఇట్టే వీధివీధినా డప్పు వేయించినట్లు వార్త ప్రచారం చేసేసింది; పైగా ఈ ఘటన అమంగళకరమని, ఊరికేదో కీడు వాటిల్లనుందని భయపెట్టేసింది!

"నిజమే, ఊళ్లో యేదో పాపం జరిగింది. లేకుంటే ఆంజనేయస్వామివారి విగ్రహానికి చెమట పట్టడమేమిటి ?"— ఊరంతా ముక్కుపై వేలేసుకొని [illegible]

అయితే ముందు ముందుగా యెవరూ ఈ విషయాన్ని నమ్మలేదు. యేమంటే నాగరాజు భవిష్యత్తు నూహించే మనిషి! అందువల్ల కొందరు అతడ్ని గుచ్చి గుచ్చి అడగటం కూడా సంభవించింది.

"నాగరాజూ! యేమిటయ్యా నీవు చెప్పేది ?"

"చెమట పోస్తోంది"—

"యెవరికి పోస్తోంది చెమట ?"—

చెప్పీ చెప్పీ నాగరాజు నాలుక పిడచగట్టుకపోయింది. ఇంత చెప్పినా అర్థం చేసుకోని జనులు పిచ్చి వాళ్లుగా కన్పిస్తున్నారతనికి! అతనింత మహత్తరమైన వార్త, ఇంత నమ్మకంగా చెప్తున్నా [illegible] "యెవరికి చెమట పోస్తోంది ?" అని ప్రశ్నిస్తూనే ఉన్నారాయెను! విసుగెత్తిపోయాడు నాగరాజు. చివరకు—

"నేనడుగుతున్నాను, యెవరికయ్యా చెమట పోస్తోంటు" ప్రశ్నించాడో వృద్ధు.

"మా బాబుకి. . . ." జవాబిచ్చాడు నాగరాజు.

"ఓరి నీ దుంపతెగా..! అయితే ఇందులో ఆశ్చర్యపడవలసిందేమిటి ? పెద్ద కొంప అంటుకపోతున్నట్లు చెప్పుకొంటున్నావ్ ? చెమట నీకు పోయడం లేదా, నాకు పోయడం లేదా ? ?"— ముసలయ్య చిటపట లాడాడు.

నిజంగా, చెమట కుండపోతగా పోసింది నాగరాజుకి—

"ఒకేసారిగా లేదయ్యా! ఆ విగ్రహం అర్థ రహితం లేదూ ఇంత చెమటప్పుడు ? నాగరాజా తండ్రికి కాదు, పూరావతలి ఆలయంలోని ఆంజనేయస్వామి కయ్యా 'చెమట పోస్తోంటూ''. . . వివర వర్తకుడో వివేకశాలి.

ఇప్పుడు అర్థమవడంతో బాటు నమ్మకం కూడా కుదిరింది మొదటి వ్యక్తికి.

మళ్ళా, చాలా సహజంగా—

"హనుమంతుల వారికే. . . ? యేకబిగిని వస్తోన్నుందా ? ?''—

. . . . . . . . . . . . . . . . . . . . .

"విన్నావే కదటయ్యా నేను స్వామిని దర్శించు కొస్తది. కళకళ్ళాడే ముఖ వర్ఛస్సుతో, నిండుగా, మాట్లాడినట్టుంటేను ! చేతిలో గద ఆ తీవి...'' భగవద్భక్తుడు వర్ణించుకెళ్ళిపోతున్నాడు !

నాగరాజా తృప్తిగా నిట్టూర్చి, మరోసారి తేలిగ్గా గాలి పీల్చుకొన్నాడు.

"ఇంతకూ జరిగిందేమిటయ్యా వివరంగా చెప్పు. . .'' విశేషానక్తి వ్యక్తపరిచాడు అప్పుడేవచ్చిన పెద్దయ్య.

భగవత్స్తుతికి అడ్డొచ్చిన ఆ గొంతుకుద్ది జూచి కొంత చిరాకు పడ్డాడు భక్తుడు. కానీ తమా యించుకొంటూ—

"వాయినా ! పూరి వెలుపలి దేవాలయంలో వెలసియున్న ఆంజనేయ స్వాములవారికి చెమట పడ్తోంది. . . . .''

తల గోక్కుంటూ, మరోవ్యక్తి ప్రవేశించి—

"అవును గానీ, నీ కళ్ళతో నీవు చూశావా అని?'' యెవరో ప్రశ్నవేశాడు.

"నీ అమ్మ కడుపు. . . బంగారంగానూ. . . లేకుంటే చెప్తానటయ్యా''

"మరయితే. విశేషం నీ నోటి మీదుగా తృప్తిగా విన్పించు. . . .''

నాగరాజా కల్పించుకొన్నాడు—

"నేను చెప్తాను వినవయ్యా. . మామూలుగా ఇవాళ ప్రొద్దున్నే మొట్ట మొదట పొల మొకసారి చూసొద్దా మని బయల్దేరి వెళ్ళాను. దారిలోనే ఉంది కదా ఆలయం. . . పొలం నుండి తిరిగివస్తూ, చాలా రోజులైందికదా స్వామివారిని దర్శించి అని ఇవ్వాళైనా చెంపలేసుకొద్దామని గుళ్ళో కడుగెట్టాను. ఆచార్యులవారేవో మంత్రాలు జపించుకొంటు న్నారు. స్వామికి దండం పెట్టుకొని, ముందుకో అడుగువేశా. . ఇంక చూద్దునుగదా స్వామివారి ఒంటినిండా చెమట పటిబొట్లు బొట్లుగా క్రింద కు కార్తోంది !

"శరీరమంతటి నుండీనా ?''—

"అవును. అదే ఇందాకటి నుండి నెత్తి నోరు కొట్టుకొంటున్నా—''

"వూం. . . . తర్వాత. . . .''

"చివరకు ఆశ్చర్యమేసి ఆచార్యుల వారినడిగా... అయినా, అవే చూడ్డంగానూల్సు. . . వణకడం మొదలెట్టాడు ! నేనంతకు ముందే భయపడి పోయాను. అంతే, ఇక అక్కడి నుండి పారిపోయి వూళ్ళోకొచ్చి పడ్డా. . . ! !

* * *

ప్రతి రచ్చబండ దగ్గరా ఇదే చర్చ. విన్నందే కొంగా ఇది నిజమా. . కాదా అనే సంశయ మెవరికీ లేదు. అందరికీ నమ్మకం కుదిరింది. గ్రామానికో యేదో అకార్యం జరిగిందనే అందరి ఉద్దేశ్యం... విశేషమేమంటే స్వామివారి విగ్రహానికి యెందుకు చెమట పడ్తోందన్నది యెవరికీ తట్టడం లేదు. యేదేమైనా, ఆంజనేయస్వామి ఉన్నాడు. ఆయనకు చెమట పోస్తోంది. ఇదే అచ్చితమైన విషయం.

ఆలోచనంతా దుఃఖకారణం కోసం సతమత పడిపోతున్నారు భక్త వరమాణువులు.

"మనిషికేనైనా విలక్షణావస్థ కల్గడం కూడా జం, అదోమాట. అంతేగాని, భగవంతునికి ఇటు వంటి పరిస్థితి, జరగకూడని సంగతాయె !''— గ్రామమంతా కలగబోయే కీడును గూర్చి ఆలో చిస్తోంది. తప్పకుండా, త్వరలోనే యేదో పెద్ద విపత్తు జరుగనున్నది. అందుకు ఈ ఘటన ముం దుగా సూచిస్తోంది. క్రమంగా చర్చలు బలంగ్గ అ, ఆంజనేయులవారినే చూడ్డానికి వూరు వూరంతా విరుచుక పడింది. నలుమైపుల నుండి మందిరం మైపు వచ్చే జనసమూహం యెక్కువైంది.

ఆ గ్రామాన్ని అనుకొనే ఓ చిన్న, పిల్లకాలువ ప్రవహిస్తూ ఉంటుంది. ప్రక్కనే కొన్ని పొలాలు కూడా ఉన్నాయ్. ఇక మిగిలినది బంజరు భూమి. ఈ భూమిపైనే ఆంజనేయస్వామి దేవాలయం ఉంది. దేవాలయం చుట్టూ అరుగు కట్టబడింది. ప్రాంగణంలో వేప, చింతచెట్లు, ఇంకా ఇతరత పిచ్చిచెట్లు స్వేచ్ఛగా పెరుగుతున్నాయ్.

ఆలయం చాలా చిన్నది, చాలా పురాతనమైనది. సున్నమంతా వెలిసిపోయి తెలతెల బోతోంది. స్వామివారి విగ్రహం కూడా తగినట్టు చిన్నదే ! గద పట్టుకొని వీరముద్రలో నిలిచిన హనుమంతుల వారు. ఓ ప్రమిద మాత్రం నిత్యం ఆ గర్భ గుడి లోని చీకట్లను పారద్రోలాలని అహర్నిశలు పాటు పడుతుంటుంది.

—మందిరం ముందు అరుగుపై చెంపలకు చేతులానించి విచారంగా కూర్చొని ఉన్నారు ఆచా ర్యులవారు వారి ధర్మపత్నినూ. వారి ముఖాలు పాలి పోయినట్లు కన్పిస్తున్నాయి. ఒక్కనాటలో వారిని చూస్తుంటే యేమనిపిస్తుందంటే 'జరగ బోయే విపత్తంతా వారిపైనే' అన్నట్లుంది !

ప్రజలు గంట మ్రోగించి దైవదర్శనం చేసి కొంటున్నారు. నాగరాజా, మున్సబు ధర్మయ్యగారు పెదకాపు నారయ్య మొదలైన పెద్దలంతా స్వామి దర్శనం జేసిపోవడమే గాకుండా సూక్ష్మ దృష్టితో సునిశిత బుద్ధితో అసలీ చెమట పట్టడం మొదట యెక్కడ ప్రారంభమై యుంటుందో కూడా అంచనా వేస్తున్నారు. సింధూర లేపనంలో దాగి ఉన్న ఆంజనేయుల వారి విగ్రహం మొదట్లో, పూర్ణ రూపంతో గంభీరంగా ఉండేది. కానీ నేడు విగ్రహం నీళ్ళు కార్తోంది ! అక్కడక్కడా సిం ధూర లేపనం చిట్లినట్టుగాకూడా ఉంది— సరే యేమైనా స్వామివారికి చెమట పట్టిన్న విష యం మాత్రం పూర్తిగా నిజమే ! నాగరాజా ఇవాళ్టికి నిజం చెప్పడమే గాకుండా, విశేషాన్ని కళ్ళారా చూపి నిరూపించుకొన్నాడు !

మున్సబు ధర్మయ్యగారు త్వరత్వరగా త్రొక్కి డిని దాటుకొంటూ వెళ్ళి మరోసారి స్వామివారిని దర్శించుకొని, అంత త్వరగా బయటపడి ఒకచోట గుమిగూడి ఉన్న జనం మధ్యకెళ్ళి—

"సోదరులారా ! మనం చూసింది మాటికి వూరు పెద్దలు జాగ్రత్తగా... ఇదే సమ్మానే, కళ్ళారా చూసి దృశ్యానికి స్వస్తి చెప్పారు.

నాగరాజా సిగరెట్ ముట్టించుకొంటూ—

"యేమి ? ఇప్పుడైనా నమ్మకం కుదిరింది కదా....'' కనుబోమ యెగరేశాడు.

"ఆ.... కుదిరినట్లే, చెమట పోస్తోంది అంత వేయు స్వామివారికి. ఇందులో పిసం యెట్టి మాత్రా సందేహం గాని, అసత్యంగానీ లేదు''— అన్నాడో నాయకుడు.

"ఇలా నాకు తెలిసినంతలో యెప్పుడూ జరగ లేదు''. . . పెదవి విరిచాడో ముసలిపురుషుడు.

"అవునుగాని, చెమట అధికంగా పోస్తోం డటం వల్ల స్వామి ముఖం వాడిపోయింది''— మీరు గమనించలేదూ ?''— నెత్తి నోరు కొట్టుకున్నాడో భాగవతార్.

"ఒక ముఖమే నంటున్నారేమండి ! మెడ, అబ్బాయి, శరీరమంతా కూడా సన్నగిలి పోతుంటేను'' అందుకొన్నాడో జటివాది !

నాగరాజా తెల్లబోయాడు.

"నేను ఉదయం చూశాను గదా ! అప్పుడింత హీనంగా మాత్రం లేదు. కానీ, ఇప్పుడు మీరు గవదలు చూశారా ?— అసలు కళే లేదు !—'' నొచ్చుకొన్నాడు. పెద్దకాపు నారయ్య పాతకాలపు వాడు, పైపెచ్చు కొంచెం సోమరి. గడ్డం నలుపు కొంటూ నిల్చున్నాడు అప్పటి నుండి ప్రస్తుత మత నికి పట్టిన విచార మేమంటే సరిగా తనుస్వామి విగ్ర హాన్ని చూడలేదు. అయినా నలుగురితో బాటు ఒక అభిప్రాయం విన్పించేశాడు పైకి ధైర్యంగా—

"స్వామివారి ముఖంలో జీవం యే మాత్రమూ లేదు... ఆయన ముఖం చూడ్డానికే విచారంగా ఉంది మరి... !''


ఈ విధంగా నానా రకాలుగా మాటలు, అభి ప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. విగ్రహం వర్ఛస్సును గూర్చి ఒక్కొక్కడు ఒక్కో విధంగా వర్ణిస్తూ ప్రక్కవారితో చెప్పుక పోతున్నాడు.

చెప్పుకోవలసిన మాటేమిటంటే ఒకడు చెప్పితే దాన్ని మరొకడు వెంటనే ఒప్పేసుకొంటున్నాడు. కాకుంటే తన విమర్శ ఎవడూ నమ్మక పోవచ్చు !

"అరే ! అసలు పూర్వపు కళే లేదాయె ! రెండురోజుల క్రితం ఎంత నిండుగా ఉండిన విగ్ర హం ? నేడు యెన్నాళ్ళనుండో రోగంతో బాధ పడుతున్న రోగిలాగ పేలగా ఉంది. మొత్తానికి ఇం దులో యేదో గొప్ప విలక్షణమైన మార్పు కలి గింది''— అందరి నోటా ఇదే మాట !—

క్రమ క్రమంగా జనసందోహం యెక్కువై కొసాగింది. ప్రజలు తండోపతండాలుగా వస్తు న్నారు. స్వామివారి దర్శించుకొని, విరోధులుగా చెంపలు వాయించుకొని దిబ్బెనలో ఉదారంగా కానుకలు వేస్తున్నారు అంతవరకు ఒక్క నయా పైసైనా దానం చెయ్యని దానయ్య సహితం ఇవ్వాళ కొంత దబ్బెనలో కానుక సమర్పించుకొని అమిత మైన భక్తి భావంతో ప్రణమిల్లిపోతున్నాడు.

కొందరు పుంగవులు వేదాలు వల్లించడం మొదలెట్టారు. వాలక మెట్లా ఉందంటే, హను మంతుల వారికి చెమట పోయటం మానేవరకూ ఈ వేద ఘోష విన్పిస్తామంటారు. కొందరు ఉపవాసం మొదలెట్టారు. మరికొందరు ఈ అరిష్ట నివారణ కోసం, తొలగేవరకు ఒక్క నీటిబొట్టైనా



# సుఖ స్వప్నములు వుడ్‌వార్డ్స్‌కు ధన్యవాదాలు!

కడుపునొప్పి, పళ్లదవం, కడుపు ఉబ్బరం, పళ్లువేయునప్పుడు కలిగే జబ్బులకు. వాడేది

వుడ్‌వార్డ్స్ గ్రైప్ వాటర్

**తెలివైన తల్లులు 100 ఏళ్ల నుంచి వాడు చున్నారు.**




Alyars ATC-508 TEL


నాలుకన్నా పీకకోసుకొని ప్రమాణాలు చేసేస్తున్నారు.

మరో వైపు స్త్రీలు— ! !

ముఖానికి చీరె చెంగులు అడ్డం పెట్టుకొని గుస గుసలు మొదలెట్టారు. చెవులూపుతూ ముచ్చట్లు, విశేషంగా చెప్పుకోడం ఇక్కడా మర్చి పోలేదు. ఇక విచారంలో కూరుక పోయిన వారి ముఖాలు యెలా ఉన్నాయో వర్ణించ వీలుగాదు మరి. ఒకవేళ నన్ను మించి సాహసిస్తే, ఆంజనేయులవారికి కాదు ఈ కష్టం సంభవించింది వారికేనని వ్రాయక తప్పదు. అసలేదో దుర్ఘటన తనభాయుల్ని ఈ విధంగా మార్పుతుందని, పోతే ఇంకా గంట అరగంటలోనే లోకం తలక్రిందులు కావచ్చునని అంచనాలు !

ఉదయం గడచి పోతోంది. ఇక మధ్యాహ్నం వీపు వేడెక్కిస్తోంది. కొందరు ఇళ్లకేగే యత్నంలో ఉన్నారు. అంతలోనే అరుంధతి అక్కడకు వచ్చింది—

"అరుంధతి"— !

అంతే ! మళ్లా ఇంటి పూమ యెవరి నోటా విన్పించలేదు ! !

ఖరీదైన పట్టుచీరెను వినసొంపుగా, ఇంపుగా రెపరెపలాడిస్తూ అరుంధతి హంసలా నడుస్తుంటే గుసగుసలు పరవశించి పోయాయి !

ఆ క్షణం స్వామివారిని మింగేసింది !

"కొంచెం ఇటుకేసి చూడండి ! యెవరు వచ్చారో.. ఓహ్"—అందరి నోటా ఇదే మాట. అందరి కళ్లూ అదే బాటను చరిస్తున్నాయి.

రసాస్వాదన నిశ్శబ్దంగా సాగుతోంది.

నాగరాజు దృష్టి అటువైపు మళ్లడమే తరువాయి, అరుంధతిని చేరుకొన్నాడు.

"యేమండీ ! అరుంధతీ దేవిగారూ, ఇలా దయ చేశారే. . . ." చిరునవ్వొలకబోస్తూ కుశల ప్రశ్నల్ని క్లుప్తంగా, గోప్యంగా విన్పించేశాడు.

అరుంధతి సొట్ట బుగ్గల్లో క్షణం సంతోషం ఉయ్యాలలూగింది. కళ్లు చారెడైనాయి. స్త్రీల వైపు పోకుండా పురుషుల మధ్య కొచ్చేసిందావె !

ఈ విషయం స్త్రీలలో కలకలం పుట్టించింది!!

"అబ్బో.... ఇక్కడ చాలా పెద్ద గుంపైందే.."

పట్టిన చెమటను పైపై చెరగులో ఒత్తుకొంటూ నలుగురిని చూస్తూ అన్నది అరుంధతి.

నారయ్య వెంటనే అందుకొని—

"జనమెందుకు చేరరూ ? ఆంజనేయస్వామి వారికి చెమట పోస్తుంటేనూ!— పైగా ఇదేమైన సాధారణ విషయమా ? ?— విశేషం" మొదటి వాడుగా, గర్వంగా విన్నవించుకొన్నాడు.

నారయ్య ఇలా అర్ధాంతరంలోనే కల్పించుకొని అరుంధతితో మాట్లాడటం నాగరాజుకి చిర్రెత్తించింది. పట్టణంలో గుట్టుగా ఉంటున్న అరుంధతి నేడు చాలా రోజులకు గాను మళ్లీ దర్శన మిచ్చిందావె !— పైపెచ్చు, యేకాంతంగా ఆమెను తోడ్కొని వెళ్లి మధుర సంభాషణలు జరుపుకోవాలని మనసు ఉబలాట పడ్తోంది. యేమంటే తనకు ఆమెతో పరిచయం ముందుమంచీ ఉంది మరి !—

అదిగాక—ఓం ప్రథమంలోనే నారయ్యలాంటి

కుసుమతి, తాలూపి మనిషి మాట్లాడటం అవమాన కరంగా ఉండటానికి— ప్రయత్న పూర్వకంగా కల్పించుకొని,

"బాగానే చెప్పున్నావు లేవయ్యా.. ఆమెకా మాత్రం తెలీదా ? నీ"— వెటకరించాడు.

"ఆఁ.... చూడండి మరీనూ....." గోమునా చూచి నవ్వింది అరుంధతి.

మంత్ర ముగ్ధులై పోయారంతా ! వచ్చి వచ్చని బంగరు వన్నెఛాయ, సంపులు వారి యువ్వనపు పొంగుతో నిగనిగలాడే నిగ్గులు దేరిన దేహం, మొగ్గ లాంటి ముక్కు. దానిమ్మగింజల్లాంటి పలువరుస, చక్రాల్లాంటి కళ్ళు... సౌందర్యం రాశి !

ఆ సౌందర్య రాశితో నారయ్యలాంటి లోపాయి కారిమనిషి మాట్లాడటం ఇప్పుడు అందరికూ మా చెడ్డ ఇదిగా ఉంది.

నాగరాజు, నారయ్యతో ఈ విషయంలో కల్పించుకోవడం అందరికూ నచ్చింది. పైగా ఏదో కసిదీరినట్లు తృప్తి పడుతున్నారు.

ఇప్పుడు అందరి ఆలోచన ఒక్కటే. ఆవేశవ ఒక్కటే. అది అరుంధతిని ఒకరిని మించి ఒకరు ఆకర్షించుకోవాలని. యేకాంతంగా సేవించుకోవా లని ఉవ్విళ్ళూరుతున్నారు. త్వరపడి పోతున్నారు. అయితే ప్రతి ఇంటావిడా అక్కడే ఉండటం వలన ఎవరూ సాహసం చేయలేకున్నారు.

మళ్ళా అరుంధతి మాట్లాడింది !—

"ఇంతకీ స్వామివారికి చెమట పట్టడానికి కారణం యేమై యుంటుందబ్బా"— కొంగు భుజాల మీదుగా కప్పుకొంది—

రామకోప్ప సెంటు గుప్పుమంది ! జనం మూర్ఛనలు పోయారు—

నాగరాజు తమాయించుకొని—

"ఈ వూళ్ళో యేదో గొప్ప పాపం జరిగి ఉండ వచ్చు. ఇచ్ఛితంగా అది జరగరానిదై కూడా ఉం టుంది— దాని ప్రభావమే ఇది. ముందుగా మూచి స్తోంది—"

అరుంధతి శిరచూన్న, ప్రసన్నవదనం నాగ రాజును విశిష్టి చేశాయి.

నవ్వుగా నవ్వింది అరుంధతి— అమాంతం యెండకాస్తా వెన్నెలగా మారిపోయింది. అందరి హృదయాల్లో తియ్యదనం గూడు కట్టుకొంది—

"పాపిష్టి వాళ్ళధి వూరైతే, పాపాలకేం కరువు ? పైగా ఇక్కడ జరక్క పోతే ఇంకెక్కడ వోటుంది ?—" కన్ను చక్రాల్లా అందరివైపు త్రిప్పుతూ, మెళువుగా తన అభిప్రాయం అంద రికీ నచ్చేట్లు చెప్పేసింది అరుంధతి !

"అయితే అవ్వచ్చు.. కానీ భగవంతువిప్పై ఈ ఘోరం జరగడమేమిటీ ?"—

సమూహంలో ఒక భక్తాగ్రేసరుడు వాపో యాడు !

అరుంధతి నోదార్చలేదు. కొన్ని క్షణాలు కాలం స్తంభించింది.

ఇప్పటికి గాని అరుంధతికి తను వచ్చిన పని గుర్తుకు రాలేదు.

త్వరత్వరగా, మృదువుగా మందిరం వైపు నడించిందామె.

గంట మ్రోయించి ఓ పది రూపాయల కాగి తం దిబ్బెలో కాన్కగా వేసి సాష్టాంగ ప్రణామ మాచరించింది.

నాగరాజులో భక్త్యావేశం పెల్లుబికింది !

"జై, వీరాంజనేయ స్వాములవారికీ"—

"జై"— ప్రదేశం ఒక్కసారి బోయ్ మంది సన్నివేశం రక్తి గట్టింది.

పురుష హృదయాలు శాంతించినయ్. స్త్రీ హృదయాలు రగుల్కొన్నయ్.

అరుంధతి వినయం వుట్టిపడేలా లేచి ఓసారి ఆచార్యుల వారివైపు సూటిగా దృక్కులు మరల్చి నవ్వుతూ వెనుదిరిగింది.

ఆంజనేయస్వామికి పట్టినట్లు ఆ క్షణం, పూజారికీ చెమటపట్టినంత పనైంది.

మందిరం నుండి బయట పడింది. అరుంధతి. సైగతో నాగరాజును పిలుచుకొంది !

"యేం, నాగరాజా, ఇంటిదాకా వస్తారా ?" నాగరాజామెను త్వరత్వరగా అనుసరించాడు.

*　　*　　*

ఇంతవరకు అదమర్చిన రసాస్వాదులందరికీ మళ్ళీ ఇప్పటికి గుర్తొచ్చింది ఇంటి విషయం. యేదో ముంచుక పోతున్నట్లు గుంభా అయ్యా రైంది. వడివడిగా నడకలు సాగినయ్.

"చూడండి ! యేలాంటి సిగ్గూ, బిడియం లేని స్త్రీయో!"— బొమ్మలు పోయిన నారయ్య పెదాలు కదిలాయి.

అప్పటి వరకు గుడి అరుగు మీద ఆలోచనా నిమగ్నుడై యున్న ధర్మయ్యకు నారయ్య మాటలు, తన ఆలోచనలకు ఓ రూపాన్నిచ్చాయ్. సంతో షంతో నారయ్యను జేరి—

"ఇటువంటి ఆడవారి వల్లనే ఈ అరిష్టం వాటిల్లింది. తెలిసిందా"— ?

"ఏల్లా"—

"యే గొడ్రాలివనో, అయ్యేంటూండి"

నారయ్య మనస్సులో ధర్మయ్య మాటలు నాటుక పోయాయ్. సరియైన కారణమన్పించింది. —ఆశ్చర్యంగా ముస్సుబున మూస్తుండిపోయా డంటే !

ధర్మయ్య తన మాట సదారణాల సత్యమని నిరూపించుకోడానికి మరో గట్టి ప్రయత్నం జేశాడు—

"ఈ సంతానం కలుగని స్త్రీలు, బిడ్డలు కలగడంకోసం బట్టలు తీసేసి నగ్నంగా స్వామి వారి యెదుట అర్ధిస్తూ వేచి యుంటారటయా" ఇందువలన స్వామివారికి అమితమైన కోపంవచ్చి యుంటుంది. ఆ కోపకారణమే ఈ చెమట బట్ట డమూ"—

"రామ, రామ యేలాంటి నీచజాతయ్యా స్త్రీ జాతి !" నోరు నొక్కుకొన్నాడు నారయ్య !

"కానీ. . . రాత్రి ఇక్కడ కెవరొచ్చి యుం టుందబ్బా"— ధర్మయ్య.

వూళ్ళోని గొడ్రాళ్ళ పేర్లన్నీ ఒక్కసారిగా సర్లించ బడ్డాయ్—

—"గంగాలయ్య కూతురు... తిరపతయ్య భార్య వెంకాయ్ చెల్లెలు, వెంకాయ్ చిన్నమ్మ. . . . "

ఈ విధంగా అందర్నీ శంకించడం మొదలైంది. ముఖ్యంగా పై పేర్లన్నీ ఓ కంట కనిపెట్ట బడ్డాయి—

క్రమంగా ఈ చర్చలో చుట్టుపట్ల వేచియున్న మహానుభావులు కూడా భాగం పంచుకోడం మొద లైంది. వారూ తమకు తెలిసిన వారిపేర్లు చెబుతూ పట్టిక పొడువు చేస్తున్నారు.

36 వ పేజీ చూడండి



తీటనధిగనాసూ బిక్కారది వారయ్య కంఠం
—కొంతెం అనుమానా స్పదంగా—

''పత! ఇవ్వాళ పాపం జరిగింది. అయితే, ఇం తకు ముందెవ్వో ఇలాంటిది జరిగి ఉండదా, కూడదా ?''—

''యెందుకు జరగలేదూ.. చాలా జరిగి ఉండ వచ్చు....'' సమూహం ఒక్కసారిగా బలపర్చింది. తన అభిప్రాయాన్ని వెలిబుచ్చింది.

# మానవుడు

19 వ పేజీ తరువాయి

''మరి కేవలం సంతానం లేనివారి పేర్లే యెం దుకు తీసికొంటున్నారు''—అధిగమించాడు వారయ్య.

మున్సబు ధర్మయ్య గొంతులో పచ్చి వెలక్కాయ ఇరుక్కొంది. సమర్థించుకొనే యత్నంలో క్రొత్త వాదం వెలువడింది—

''వారయ్యా చెప్పేదాంట్లో సత్యం లేకపోలేదు. తెలిసిందేగా.....చింతామణిలాంటి స్త్రీలు పూరంత టిని నాశనం చేస్తున్నారు. అందువల్ల కూడా ఈ అరిష్టం సంప్రాప్తించి ఉండవచ్చు, అందు కనే నే చెప్పేది అంటూ ఉంటాను...''

''యేమని''—?

''ఇటువంటి స్త్రీల వంట పచ్చివాళ్లు పోవద్దని. అయితే నా మాట యెవరు ఖాతరు చేస్తు న్నారు. . వ్వ్వ్వ్, కుర్రకారంతా చెడిపోయింది. నేడు యే యువకుడైనా గోదాలోకి దిగుతున్నాడా?''

వారయ్య తమాయించుకొని మాట్లాడాడు.

''ఎందుకుగానీ, మీరు కసరత్తులుజేసి ఏ సిం హాన్ని చంపుకొచ్చారు. కొంచెం నాకూ విన్పించండి వింటాను''—వెటకారం ధ్వనించింది కంఠంలో.

''వీరిదో ప్రచారం బయల్దేరింది వూళ్లో''— మరో కంఠం నిష్కారాలాడింది. మున్సబు గారి మాట క్రింద పడిపోయేలాగుంది. కాని తెలివిగా తనను తను సంబాళించుకొని, సమర్థించుకొంటూ

''యేం. . . నా ప్రచారానికే మొచ్చింది అం టాను ? సంవత్సరాల తర్వాతైనా ఈ ప్రచారం హనుమంతుల వారిపైన బడుతుంది'' — అన్నాడు.

వారయ్య మరి మాట్లాడలేదు. మున్సబుగారికి సదవకాశాన్ని వినియోగించుకొన్నాడు. యేదో పమన్న దంటూ తప్పుకొన్నాడు.

ప్రజలు మున్సబుగారు చేసిన ప్రచారం, నిర్వహించిన కుస్తీ పోటీల గూర్చి చర్చించుకోసాగారు.

మధ్యాహ్నమైంది. జనం పలుచనౌతున్నారు. అయితే, కొందరు భాషకులు ఇళ్ల కెళ్లినవారు భోంచేసి అప్పటికప్పుడే కడుపు చేత బట్టుకొని భుక్తాయాసమైనా తీర్చుకోకుండా తిరిగి దేవా లయం వద్దకు చేరుతున్నారు. కొందరు తిరిగొస్తే వస్తున్నారు. ఇందువల్ల వచ్చేపోయే జనం సమమౌ తున్నారు.

క్రొత్త జనం స్వామివారి దర్శనం చేసికొంటు న్నారు. ఎముకల్లేని చేతులు అపరిమితంగా కాను కలు కుమ్మరిస్తున్నాయ్. కొందరు భక్తాగ్రేసరులు భజన మొదలెట్టారు. కొందరు జపం చేసికొంటు న్నారు.

పూజారి ఆచార్యులవారు అప్పుడప్పుడు ఓగుడ్డ పేలికతో ఆంజనేయులవారికి పట్టిన చెమటను తుడుస్తున్నారు. కాని అంతలోనే యథాప్రకారం చెమట పట్టేస్తోంది. బొట్లు బొట్లుగా నీళ్లు ప్రతిమపై పారుతున్నాయ్. మొత్తం వినాశ యేమనిపిస్తుందంటే స్వామివారికి కొంచెం కోపా వేశం తగ్గినట్టుంది. ఉదయం కంటే ప్రస్తుతం చెమట నిమ్మళించింది.

వివిధ రకాలైన కారణాలు విప్పించాయ్. కొం దరు వూహించారు. మరి కొందరు తర్కిస్తున్నారు. అయితే ఒక మాటకు అందరూ తలొగ్గేస్తున్నారు— యేమంది?— ''వూళ్లో యేదో జరగరాని అగత్యం జరిగి పోయింది, పాపం పెరిగిపోతోంది''. అని!!

''కొన్నాళ్లుగా వూరి పరిస్థితులేం బాగోలేదు. పూర్తిగా చెడిపోయింది గ్రామం. అటువంటప్పుడు దేవతలు ఎన్నాళ్లని కళ్లు మూసికొని ఉండగలరు? యెప్పుడో ఒకప్పుడు వారికోపం ప్రస్ఫుటం చేయక తప్పదు. అదే ఈ వేళ జరుగుతోంది. అందు వల్ల ఇక ముందెప్పుడూ మనం చెడుకి లోను గాకుండా


ఋజువైన పామోలివ్ పద్ధతితో మీ శిరోజాలను సౌందర్యవంతం చేసుకొనండి




పామోలివ్ పెర్‌ఫ్యూమ్‌డ్ కోకొనెట్ హెయిర్ ఆయిల్...

మీ జుత్తును పోషిస్తుంది. నిగనిగలాడుతూ ఒత్తుగా పెరిగే జుత్తు పామోలివ్‌తో సహజంగా అమరుతుంది. మనోహరమైన మూడు సువాసనలలో దొరుకుతుంది — గులాబి, లవెండర్, మల్లె.




పామోలివ్ కోకొనెట్ ఆయిలు షాంపూ...

ప్రఖ్యాత పద్ధతిలో ప్రశస్తమైన కొబ్బరి నూనెతో ప్రత్యేకంగా తయారు చేసినది. దీనిని ఉప యోగిస్తే జుత్తుకు కొత్త అందం సమకూరుతుంది. పామోలివ్ యొక్క అపారమైన, పరిపోషక నురగ మీ జుత్తును, తలమీది చర్మాన్ని చక్కగా పరిశుభ్రపరుస్తుంది. మీ జుత్తు కుసుమ కోమలంగా, ఆరోగ్యంగా పెరుగుతుంది.

అధునాతన భారతీయనారులు శిరోజసౌందర్యం కోసం పామోలివ్ ఎంచుకొంటారు

PCH-334-TEL

మంచి మార్గాన్ననుసరించాలి. గ్రామ నైతిక విలువల్ని పరిరక్షించడం మనవిధి. స్త్రీలు పూర్తి కట్టు బొట్లతో వ్యవహరించాలి. ముఖ్యంగా పురుషులతో మాట్లాడ్డం యెవరూ చూడరాదు.

ఇక పోతే, పురుషులు సాధ్యమైనంతవరకు తమను తాము నిగ్రహించుకోవాలి. ఈ నియమాలు అనుకున్నట్లు నెరవేరాలంటే ముఖ్యంగా రాత్రిళ్ళు యెవరూ బయటికి రాకూడదు. వూళ్ళో భగవన్నామ సంకీర్తన ప్రారంభం కావాలి. నాటకాలు అవీ పూర్తిగా నిలిచిపోవాలి. . . తక్షణ కర్తవ్య మేమంటే వీటన్నింటిని అమలు పరచడమే, ఇందువలన మన గ్రామం పవిత్రమైందిగా నిలిచిపోతుంది. ఓ వేళ ఇలా జరగదా.. ఇక మన గ్రామం గ్రామంలా ఉండదు. వల్లకాడౌతుంది.'' నారయ్య తన ధీర్ఘోపన్యాసాన్ని క్షణం ఆలోచనా నిమగ్నుడై ఆపాడు.

నియమాలు, బాధ్యతలు వింటున్న ఓ పౌరుడు తన సందేహం ఇలా విన్పించాడు—

''సరే ! ఇదంతా జరగవలసిన మాట. నిజమే. బాగానే ఉంది. కానీ, ఇప్పుడు ముందుగా భగవంతుని మీదనున్న ఈ కష్టమెలా తొలగుతుంది ? యేమిటి ఉపాయం ? ?—

''అవునవును. తక్షణం యేదైనా ఉపాయం ఆలోచించాల్సిందే !''— మరో పౌరుడు తన పౌరుణ్ణి బలపరిచాడు.

నారయ్య ఆవేశం ఆగ్రహం దాల్చింది.

''ఆలోచించాలి. ఆలోచించాలి అంటే యేమిటి సరిపోతుంది ! ఇందువల్ల ఉపాయం బయటికొస్తుందా ? ?

''లేదు''

''లేదు అంటంవల్ల యేమి తట్తుంది ?''

''యేమీ లేదు''

''అరె తండ్రీ, ఇదేమైనా నొక్కటమట్రా ? మూడు పూటలా తింటానికి ? ?

''కాదు.''

''శభాష్.. ఇప్పుడు నిజం చెప్పావురా ?'' నారయ్య యేదో నగ్న సత్యాన్ని కనిపెట్టినట్లు పగలబడి నవ్వాడు.

కానీ పూర్తి ఆనందాన్ని ఆస్వాదించనీయలేదొక నాగరికుడు.

''అసలు మీకు తెలుసునటయ్యా పట్నం ప్రజలు చెమట పడ్తే యేం జేస్తారో ? ? మహా తెలిసినట్లు''—

నారయ్య బిర్ర బిగిశాడు.

''యేమిటి ? యేమిటి చేస్తారు ? తువాళ్ళతో తుడుచుకొంటాడు అంతేనా, యెవరికి తెలీదు ?''—మళ్ళీ శక్తిని పుంజుకొన్నాడు.

''అది చేస్తారు. కానీ దానికంటే తెల్లని మెత్తని పొడిలాంటిది. అది పౌడరు. పౌడరు శరీరమంతటూ చల్లుకొంటారు. దానితో పట్టిన చెమట క్షణంలో మాయమవుతుంది.''

''అంతే ఆ పొడి యేదో తెప్పించి హనుమంతుల వారిక్కూడా పట్టిద్దామంటారా ? బలేవాళ్ళు దొరికారయ్యా'' నలువురి నుద్దేశించి పలికాడు నారయ్య.

''అనిగాదయ్యా, యేదో ఓ ఉపాయం చెప్పానను'' చుట్టూ చూసుకొన్నాడు నాగరికుడు.

ఓ వృద్ధుడు అందుకొన్నాడింతలో—

''ఇలాంటి కుర్రకారుండబట్టే ఇటువంటి అనర్థాలొచ్చి పడుతున్నాయి. ఈ అఘాయిత్యాలతో లోకం ఇవాళ రేపో మునిగి పోతుంది. అసలు మన వూరు ఇవాళే మునుగుతుంది''— అని థోరణితో గవదలు నొక్కుకొన్నాడు. అందరూ ముసలివాని మాటల్ని యెత్తి పట్టుకొన్నారు.

మళ్ళీ జనం నీడ ఉన్న ప్రదేశాలు చూసు కొంటూ సమూహంలోంచి తప్పుకుంటున్నారు. గుస గుసల పనీయండి, తర్కాలు కానీయండి ఒకటే— అందరి ఆలోచనా ఒక్కటే— కాని అది కేవలం పారశూన్యం.

కాలం స్తబ్దగా గడచి పోతోంది. కొందరు జరిగేదేదో జరక్కపోదని గ్రామానికి తరలడం కూడా నిశ్శబ్దంగా అవుతోంది.

సూర్యాస్తమయమైంది. పూజారి గుడి వెలుపలి కొచ్చి—

''తగ్గిపోయిందయ్యా''— పెద్దగా అరిచాడు.

ఆలోచనా నిమగ్నులై— సందిగ్ధంలో, వేచియున్న జనానికి యేమిటి తగ్గిపోయిందో మొదటి క్షణంలో అర్థం గాలేదు. అవగాహనయేసరికి దేవళం కిటకిట లాడింది.

భజనలు నిలిచిపోయాయ్. ఉపవాసాలు ఫలించాయ్—

ఆచార్యులవారు వినమ్రులై భగవానుని స్తుతించి ఫలహారం పంచారు. అంతటా ఆనందం వెల్లివిరిసింది. గ్రహణం పట్టివిడిచిన చంద్రునిలా ప్రదేశమంతా ప్రకాశించింది. అరిష్టం తొలగి పోయింది. మళ్ళీ స్వామివారి దర్శనం కోసం జనులు యెగ బడుతున్నారు.

పూర్తిగా చెమట బట్టటం మానేసింది హనుమంతుల వారికి !

చీకటి పడ్తోంది. జనం తృప్తిగా తరలిపోతోంది.

అసఖ్యాకంగా కొబ్బరికాయలు పగిలాయ్. పూలు స్వామివారి విగ్రహాన్ని కప్పేశాయ్. కానుకల దిబ్బెన క్రిక్కిరిసి పోతోంది—

స్వామి అనుగ్రహించాడు. సంరంభం ముగిసింది—

''జరిగిందేదో జరిగిపోయింది. ఇకముందెప్పుడూ ఇలాంటి అపచారం జరక్కుండా చూసుకోవాలి. మరోసారి ఇలాంటి విపత్కర పరిస్థితి యేర్పడితే మన గ్రామం పొదిలోకి కూడా రాదు.''— దృఢ విశ్వాసాన్ని ఒకరితో ఒకరు చెప్పుకొంటూ ప్రసాదం కళ్ళ కొద్దుకొని తిని చెంపలేసుకొంటూ జనులు గ్రామం వైపు తరలారు.

* * *

బాగా చీకటైంది. ఇక అక్కడ మిగిలింది ఇద్దరు. పూజారి, ఆయన భార్య.

పూజారి దిబ్బెనలోని డబ్బు లెక్కిస్తూ ఓ పది రూపాయలు వేరేదీసి బొడ్లో దోపుకొని మిగిలినది, భార్యకు జాగ్రత్తలు చెప్తూ ఒప్పగించుకొన్నాడు.

కొబ్బరి చిప్పలు మూట గడుతూ పూజారిణి భర్తతో అన్నది—

''నీ వివాళ యెంతో ధైర్యంగా, యెంతో తేలికగా పని గడిపేశావ్ !''

పూజారి చుట్టుపట్ల పరికిస్తూ— ''ధైర్యమేమిటే పిచ్చిదానా ?— యేమీలేదు. మామూలుగా విగ్రహానికి సింధూర లేపనం చేస్తామా! అలా చాలాకాలంగా పూస్తూండటం వల్ల విగ్రహం చూడ్డానికే వికృతంగా తయారైంది. సింధూరం మందంగా బిరడు గట్టింది. స్వామి ఆకారమే మారి పోయింది. రాత్రి పనిగట్టుకొని ఇవాళ శుభ్రంగా గీకేద్దామని పగుళ్ళలో నీళ్ళు నింపాను. మెత్త బడ్తుందిగదా అని. ప్రొద్దున కల్లా ఆ నీళ్ళు క్రమంగా క్రిందకు కారటం ఆరంభించాయి. నాగరాజు ఇది చూసి స్వామివారికి చెమట పోస్తోందేమిటని ప్రశ్నించాడు నన్ను. నేనేం మాట్లాడలేదు. అంతే క్షణంలో వూరంతా అంటుక పోయింది. డప్పు వేయించినట్లు టాంటాం చేశాడు నాగరాజు. ఇదీ ఒకందుకు మంచిదేనని నేనూ తగినట్లు నటించాను. ఆపై జరిగింది నీకూ తెలుసు. ఇందులో మన తాతగాడి ముల్లేమీ పోలేదు''— మీసం మెలేస్తూ భార్యకు తన సామర్థ్యాన్ని చాటుకొన్నాడు.

మళ్ళీ భార్యనుద్దేశించి—

''కానీ, కానీయ్ త్వరత్వరగా పూర్తిచెయ్. బాగా చీకటి పడిపోయింది'' అంటూ బయటెవరైనా తమ మాటల్ని విన్నారేమోనని కళ్ళు కుంచించుకొని మరీ చూశాడు పూజారి !

లేదు ! ఆ రహస్యం వారిరువురికి ఆంజనేయ స్వామికి, గర్భగుడిలో వెలిగే ప్రమిదకూ తప్ప మరెవరికీ తెలియలేదు. తెలియబోదు. పూజారి, వారి సతీమణి చీకట్లో దారిజేసికొంటూ వూరివైపు సాగారు—

ఇద్దరి మధ్యా మౌనం—

అల్లంత దూరంలో కాలువ ప్రక్కగా నాగరాజు తమ వైపే వస్తూండటం గమనించాడు ఆచార్యుల వారు. క్షణం ఆగి భార్యతో—

''చూడు ! నీవు ఇంటికి, ముందు పద. కొంచెం సేపట్లో నేనూ వచ్చేస్తాను'' అని నాగరాజును కలిసేందుకు నిరీక్షించాడు.

పూజారిణి వెళ్ళిపోయింది.

''నాగరాజా''—

''యెవరూ ? ఆచార్యులవారా ! నమస్కారమండీ ? ఇంటికెళ్తున్నారా ?''—

''అవును గానీ, నీవు ఇటెక్కడికి ?''

నాగరాజు త్వరపడుతున్నాడు. తడబడుతూ అన్నాడు.

''పొలం వెళ్తున్నా. . . యేదో ఇటుగుండా వెళ్తే స్వామివారి దర్శనం జేసికో వచ్చును గదా అని.

''మరి నే వస్తా''—

''అరె ! వెళ్దువుగాని ఓ క్షణం— చూడూ ఇదిగో లంక పొగాకు. చుట్ట చుట్టుకో''— బనీను జేబులోంచి ఓ పొగాకు కాడ తీసిచ్చాడు పూజారి.

ఆ తర్వాత క్షణం పిచ్చాపాటి మాట్లాడి చివరకు యేదో అడిగినట్లు అడిగేడు !

''ఇవాళ పగలల్లా యెక్కడ గడిపావేమిటి ?— అరుంధతి ఇంట్లోనా ? ?''—

''ఆఁ. . . యేమిటీ ?''. . . గతుక్కుమన్నాడు నాగరాజు.

''మరేం విశేషం లేదులే ! యేదో అలా అడిగేశా''— నవ్వాడు పూజారి.

నాగరాజు క్షణం పరాకు చిత్తగించాడు.

పూజారి క్షణం తటపటాయించి, భావావేశుడవుతూ బొడ్డు తడుముకొని, తమాయించుకొంటూ అన్నాడు—

''నాగరాజా? అరుంధతి ఇల్లెక్కడన్నావ్?'' ★